**Andhra Jyothi**

# నవంబర్ 19 నుంచి ఎస్సై మెయిన్స్ పరీక్షలు

- షెడ్యూల్ విడుదల చేసిన రిక్రూట్‌మెంట్ బోర్డు

**క్రైంబ్యూరో, నమస్తే తెలంగాణ:** ఎస్సై నియామకాల మెయిన్స్ పరీక్ష షెడ్యూల్‌ను పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు విడుదల చేసింది. నవంబర్ 19 నుంచి 27 వరకు పరీక్షలు జరుగనున్నట్టు రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్ జె పూర్ణచందర్‌రావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారిక వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆయన సూచించారు. గత రిక్రూట్‌మెంట్‌కు పూర్తి భిన్నంగా మెయిన్స్ రాతపరీక్షలను నిర్వహిస్తమని తెలిపారు.

**పరీక్ష షెడ్యూల్**

☞ **19-11-2016** ఉదయం 10:00 నుంచి 1 గంట వరకు అన్నివిభాగాల అభ్యర్థులకు అర్థమెటిక్, రీజనింగ్, మెంటల్ ఎబిలిటీ పరీక్ష

☞ **19-11-2016** మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు సివిల్, ఏఆర్, ఇతర విభాగాల వారికి జనరల్‌స్టడీస్ పరీక్ష

☞ **20-11-2016** ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 1 వరకు అన్ని విభాగాల అభ్యర్థులకు ఇంగ్లిష్ పరీక్ష

☞ **20-11-2016** మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 గంటల వరకు సివిల్, ఏఆర్, బెటాలియన్, ఇతర అభ్యర్థులకు తెలుగు/ఉర్దూ పరీక్ష

☞ **27-11-2016** ఉదయం 10:00 నుంచి 1 గంట వరకు ఎస్‌ఐ కమ్యూనికేషన్ అభ్యర్థులకు టెక్నికల్ పేపర్ పరీక్ష

☞ **27-11-2016** మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 గంటల వరకు పీటీవో అభ్యర్థులకు టెక్నికల్ పేపర్ పరీక్ష